NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2015

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER I

Time: 2 hours 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 10 pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2015

**SECTION A**

# 1-వ భాగము
# గ్రహించుట

క్రింద ఇచ్చిన కథను చదివి అర్థంగ్రహించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

## పిల్లులు - కోతి

ఒకనాడు రెండు పిల్లులు ఆహారమునకై బయలుదేరినవి. అవి ఆ యిల్లు, యీ యిల్లు తిరిగినవి. కాని ఎక్కడను ఆహారము దొరకలేదు. చివరకు ఒక యింటిలో వానికి ఒక రొట్టెముక్క దొరికినది.

కాని ఆ పిల్లులకు ఆ రొట్టెముక్కను పంచుకొనుట చిక్కు అయినది. ఒక పిల్లికి యింకొక పిల్లిమీద నమ్మకము లేకుండెను. ఒకటి ఎక్కువ కాజేయునని ఇంకొకటి అనుమానము పడినది "నేను రొట్టెను పంచుతాను" అని ఒక పిల్లి హడావుడిగా అన్నది. రెండవ పిల్లికి కోపము వచ్చినది. "నీవు పంచియిచ్చిన నేను తినవలెనా?" అని రెండవది పలికెను. ఒక పిల్లి ఆ రొట్టెను నోటితో పట్టుకొనెను. రెండవ దానికి కోపము ఎక్కువై ఆ రొట్టెముక్కను లాగుకొనెను. అవి పోట్లాడుచు ఒక చెట్టు క్రిందికి వచ్చెను.

ఆ చెట్టుపైన ఒక కోతి ఉండెను. ఆ కోతి పిల్లుల దగ్గఱగల రొట్టెను చూచెను. అది లంఖణములు చేసినట్లు బక్కచిక్కి ఉండెను.

IEB Copyright © 2015

ఇది నాకు పథ్యం అనుకొని ఆ కోతి మెల్లగా చెట్టు దిగి పిల్లుల దగ్గఱకు వచ్చి "పోట్లాట ఎందుకు; సంగతి యేమి ?" అని అడిగెను. పిల్లుల మాటలను విని కోతి "మీకు సమముగా యీ రొట్టెను పంచెదను. పోట్లాడవద్దు" అని రొట్టెను తీసికొనెను. తమకు న్యాయము జరుగునని పిల్లులు అనుకొనెను.

ఆ కోతి రెండు పెంకులు, ఒక కఱ్ఱ, త్రాడు తెచ్చి తరాజు తయారుచేసెను. పిల్లులు ఊరకే చూచుచుండెను. ఆ రొట్టె ముక్కను రెండుగా చీల్చి, రెండు ముక్కలు రెండు పెంకులలో పెట్టి, తరాజు కఱ్ఱను పైకి ఎత్తెను. ఒక పెంకు క్రిందికి, ఇంకొక పెంకు పైకి ఉండెను. క్రిందికి ఉన్న పెంకులోని రొట్టెను తుంచి నోటిలో వేసికొనెను. మఱల ఆ కోతి తరాజు పైకెత్తెను. మఱొక పెంకులోని రొట్టె బరువుగా ఉండెను. దానిని తుంచి కోతి నోటిలో వేసికొనెను అది తరాజును మఱల పైకెత్తెను. మొదటి భాగం రొట్టె బరువుగా ఉండెను. దానిని తుంచి నోటిలో వేసికొనెను. ఇట్లా కోతి రొట్టెనంతా కాజేసెను. పిల్లులు చూచుచు కూర్చుండెను. కోతి న్యాయము చేయు నట్లే నటించి, రొట్టెనంత తినెను. దాని ప్రాణము కోలుకొనెను. అప్పుడు పిల్లులు ఒకేసారి "అయ్యో" అని అఱచెను.

1.1 సరియైన జవాబు గుర్తించండి.

1.1.1 ఈ కథ పేరు

(a) శ్రీ రామదాసు

(b) పిల్లులు - కోతి

(c) కాకి నక్క (2)

1.1.2 ఈ కథలో ఎన్ని పిల్లులు ?

(a) మూడు

(b) పది

(c) రెండు (2)

1.2 ఖాళీలను పూరించండి.

1.2.1 యింటింటి తిరిగి తరువాత ఒక యింటిలో ఒక ___1.2.1___ దొరికింది.

1.2.2 చెట్టుపైన ఒక ___1.2.2___ ఉండేను.

1.2.3 పిల్లులు ఒకేసారి ___1.2.3___ అని అఱచేను. (6)

1.3 ఈ క్రింది ప్రశ్నలకు అవును/కాదు జవాబు వ్రాయండి

1.3.1 ఒకనాడు ముడు పిల్లులు ఆహారమునకై బయలు దెరినవి.

1.3.2 ఒక పిల్లికి యింకొక్క పిల్లిమీధ నమ్మకము లేకుండెను.

1.3.3 ఆ చెట్టు క్రింద ఒక కోతి ఉండేను.

1.3.4 కోతి చెట్టుపై నుంచి మెల్లగా దిగింది.

1.3.5 కోతి రొట్టెముక్కను పంచుకొనితరువాత ఇవంత పిల్లులకు ఇచ్చింది. (10)

IEB Copyright © 2015

1.4 ఈ క్రింది వాక్యములను సరిగా తిరిగి వ్రాయండి.

1.4.1 తిరిగినవి యీ యిల్లు, ఆ యిల్లు అవి.

1.4.2 పిల్లిమీద యింకొక నమ్మకము లేకుండెను ఒక పిల్లికి.

1.4.3 కోపము పిల్లికి రెండవ వచ్చినది.

1.4.4 చెట్టుపైన ఉండెను ఆ కోతి ఒక.

1.4.5 "అయ్యో" అప్పుడు అఱచెను ఒకేసారి అని పిల్లులు. (10)

1.5 క్రింది పదములను సరిగ్గా వ్రాయండి.

1.5.1 రెండు పిలులు

1.5.2 నమకము

1.5.3 పోటాడుచు

1.5.4 తేసీకొనెను

1.5.5 పైకెతెను (10)

1.6 ఈ క్రింది పదములను వెడలీసి వ్రాయండి (సంధులను)

1.6.1 లెకుండెన

1.6.2 తీసికొనెను

1.6.3 ఎక్కడైయున

1.6.4 అనగననగ

1.6.5 అర్థంగ్రహించి (10)

1.7 ఈ క్రింది పదములకు స్త్రీలింగం వ్రాయండి.

1.7.1 మగ కుక్క

1.7.2 రాజ

1.7.3 నాన్న

1.7.4 స్నేహితుడు

1.7.5 కొడుకు (10)

**60 marks**

**SECTION B**

**వ భాగము**

ఈ క్రింది ఇచ్చిన పాఠము చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

1.

# ద్రౌపదీ స్వయంవరము

పూర్వము పాంచాలదేశమును ద్రుపదుడు అను రాజు పాలించుచుండెను. ఆయనకు ధృష్టద్యుమ్నుడు అను కొడుకును కృష్ణ అను కూతురును పుట్టిరి. ద్రుపదుని కూతురు కనుక కృష్ణకు ద్రౌపది అను పేరు కూడ వచ్చెను. ద్రుపదుడు వారిని అల్లారుముద్దుగా పెంచి విద్యాబుద్ధులు చెప్పించెను.

కొంతకాలమునకు ద్రౌపదికి పెండ్లి ఈడు వచ్చెను. తండ్రి ఆమెకు పాండురాజు కుమారుడును, విలువిద్యయందు నిపుణుడును, ఐన అర్జునుడు అన్ని విధముల తగిన భర్త అని అనుకొనెను. కాని కౌరవుల మాయోపాయమునకు లోనయి పాండుకుమారులును వారి తల్లి కుంతియును లక్కయింట కాలి మరణించిరవి ఒక దుఃఖవార్త విని ద్రుపదుడు చాల విచారించెను.

మహాబలులును ధర్మపరులును అయిన పాండవులు ఎక్కడనో క్షేమముగా ఉందురే కాని మరణించి ఉండరని ద్రుపదుని గురువు ఆయనను ఓదార్చెను. ద్రౌపదికి స్వయంవరము చాటిన ఎడల వారు తప్పక ఆ స్వయంవరమునకు వత్తురు అని ఒక ఉపాయముకూడ చెప్పెను.

అంతట ద్రుపదుడు దానికి సంతసించి కూతురి స్వయంవరము చాటెను. అర్జునుడు దానికి తప్పక వచ్చుటకు ఒక ఉపాయమును పన్నెను. ఆకాశమునందు ఎత్తుగా ఒక మత్స్యయంత్రము తిరుగుచుండును. ఒక బలమైన వింటిని ఎక్కుపెట్టి బాణముతొడిగి ఆ తిరిగెడి మత్స్యయంత్రము యొక్క ప్రతిబింబమును నీటిలో చూచుచు

IEB Copyright © 2015

ఆ మత్స్యయంత్రము తెగిపడునట్లు కొట్టినవానిని ఆ కన్య తనభర్తగా వరించును. విలువిద్యయందు సాటిలేని అర్జునుడు ఒక్కడే ఆ యంత్రమును కొట్టగలడని ద్రుపదుని నమ్మకము.

స్వయంవరమునకు రాజకుమార్తులు అనేకులు వచ్చిరి. లక్కయిల్లు కాలినప్పుడు అందుండి తప్పించుకొని అప్పటినుండియు మారువేషములతో ఉండిన పాండవులుకూడ వచ్చి ఆ స్వయంవర సభలో ఒకమూల కూర్చుండిరి.

రాజకుమారులలో కొందరు వింటినికూడ ఎక్కుపెట్ట లేక సిగ్గుపడిరి. కొందరు ఎక్కుపెట్టినను బాణమును తొడగలేకపోయిరి. అంతట నివురుగప్పిన నిప్పువలె మారువేషమున ఉన్న అర్జునుడు అన్న అగు ధర్మరాజు అనుమతిని పొంది మత్స్యయంత్రమును కొట్టుటకు ముందుకువచ్చెను.

విలువిద్యయందు పేరుమోసిన అనేక రాజకుమారులకు శక్యముకానిది పేరును ఊరును లేని ఈయనవలన కానే కాదని అక్కడ చేరినవారిలో చాలమంది అనుకొనిరి. అంతట అర్జునుడు వింటిని సమీపించి గురువులకు నమస్కరించి వింటికి ప్రదక్షిణముచేసి దానిని అవలీలగా ఎక్కుపెట్టి బాణము తొడిగి, ఎత్తున తిరిగెడి మత్స్యయంత్రముయొక్క ప్రతిబింబమును నీటిలో చూచుచు, అది తెగిపడునట్లు బాణమువేసెను.

అంతట ద్రౌపది మిక్కిలి సంతసించి అర్జునుని సమీపించి తన చేతిలోని పూలమాలతో ఆయనను అలంకరించెను. అనగా ద్రౌపది అర్జునుని తన భర్తగా వరించెను అన్న మాట. అదే స్వయంవరము.

1.1 **ప్రశ్నలు**

1.1.1 పాంచాల దేశమును ఎవరు పాలించుచుండెను?

1.1.2 ద్రుపదుడు కూతురు, కొడుకుల పేర్లు ఏమి?

1.1.3 అర్జునుడు అన్న దర్మరాజు అనుమతిని పొంది ఏమి చేసెను?

1.1.4 అర్జునుడు వింటని సమీపించి గురువులకు నమస్కరించి ఏమి చేసెను?

1.1.5 ద్రౌపది సంతోసించి అర్జునుని సమీపించి ఏమి చేసెను? (10)

1.2 ఈ క్రింది పదములకు అర్ధము ఇవ్వండి.

1.2.1 అల్లారు ముద్దుగా

1.2.2 మరణించిరి

1.2.3 ఉపాయము

1.2.4 సంతోసించి

1.2.5 ప్రతిబింబము (10)

**[20]**

IEB Copyright © 2015

## 2. POEMS పద్యములు

2.1 ఈ క్రింది పద్యమును పూరించండి

తన కోపమె ( 2.1.1 ______ )
( 2.1.2 ______ ) తనకు రక్ష దయ ( 2.1.3 ______ )
తన సంతోషమె స్వర్గము
తన దు:ఖమె ( 2.1.4 ______ )
( 2.1.5 ______ ) సుమతీ.

(10)

2.2 ఈ క్రింది పాటుని చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

Read the following song and answer the questions that follow:

### మా తెలుగు తల్లి

– శంకరంబాడి సుందరాచారి



మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలి పోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం - నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ !

ప్రశ్నలు

2.2.1 శంకరంబాడి సుందరాచారి వ్రాసిన పాట పేరు ఏమిటి ?

2.2.2 ఆ పాటని ఎవరి గురించి వ్రాశారు ?

2.2.3 కృష్ణ , గోదావరి అనేవి ఏమిటి ?

2.2.4 త్యాగయ్య ఎవరు ?

2.2.5 అమరావతి అంటే ఏమిటి ? (10)

**[20]**

**40 marks**

**Total: 100 marks**

IEB Copyright © 2015